తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
గురువారం, డిసెంబర్ 11, 2025 | సంపుటి-1 సంచిక-357 పేజీలు- 12
The Largest Readers Local Digital Daily

# బీటెక్ విద్యార్థి దారుణ హత్య

- కూతురిని ప్రేమిస్తున్న యువకుడిని ఇంటికి తీసుకెళ్లి
- పెళ్లి విషయం మాట్లాడదామని పిలిచి బ్యాట్ తో కొట్టి హత్య
- యువతి కుటుంబ సభ్యులపై కేసు నమోదు
- దర్యాప్తు చేస్తున్న పోలీసులు
- వివరాలు వెల్లడించిన సీఐ నరేష్

5




అమీన్ పూర్, డిసెంబర్ 11 (సిరిన్యూస్) : కూతురుని ప్రేమిస్తున్నాడనే కక్షతో యువకుడిని ఇంటికి పిలిపించి హత్య చేసిన దారుణ సంఘటన రమ్మీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. అమీన్ పూర్ పరిధిలోని సృజన లక్ష్మీ నగర్ కు చెందిన యువతి శ్రీజ హైదరాబాద్ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్ కళాశాలలో ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్న జ్యోతి శ్రవణ్ సాయి అలియాస్ శివ (20) గత కొన్ని ఏళ్లుగ ప్రేమించుకున్నారు.. పెళ్లి గురించి మాట్లాడుదామని ఇంటికి పిలిచి అత్యంత పాశవికంగా దాడి చేసి హత్య చేసిన యువతి కుటుంబ సభ్యులు, కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




# నేడే ఓటింగ్ కౌంటింగ్
## అభ్యర్థుల్లో ఉత్కంఠ

సుదీర్ఘ కాలం తర్వాత గ్రామ పంచాయతీ పోలింగ్ గురువారం జరగనుంది. తొలి విడత ఉమ్మడి జిల్లాలోని 20 మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. సంగారెడ్డి జిల్లాలో 136 జీపీలు.. మెదక్ లో 144, సిద్దిపేట లో 163 ఎన్నికలు జరగనున్నాయి.. ఇప్పటికే పలు గ్రామాలకు సర్పంచ్ ల ఏకగ్రీవం అయ్యారు. ఇప్పటికే జిల్లా కేంద్రాల నుంచి మండల కేంద్రాలకు, మండల కేంద్రాల నుంచి పంచాయతీ కేంద్రాలను ఎన్నికల సామాగ్రి తరలించారు. ఉదయం 7 గంటల నుంచి ఓటింగ్ మొదలు కానుండగా.. మధ్యాహ్నం 1 గంటల వరకు కొనసాగనుంది.. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి.. సాయంత్రం వరకు విజేతలను ప్రకటించనున్నారు. అదేవిధంగా ఉప సర్పంచ్ ఎంపిక కూడా పూర్తి చేయనున్నారు. దీంతో అభ్యర్థుల్లో ఉత్కంఠ మొదలైంది.. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి భారీ పోలిస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

–ప్రత్యేక ప్రతినిధి, సిరి న్యూస్

- ఉమ్మడి జిల్లాలో 20 మండలాల్లో పోలింగ్...
- సంగారెడ్డి జిల్లాలో 136 జీపీలు.. మెదక్ లో 144, సిద్దిపేట లో 163
- పలు గ్రామాలకు సర్పంచ్ ల ఏకగ్రీవం
- ఏకగ్రీవమైన జీపీలు మినహాయిస్తూ మిగతా గ్రామాల్లో ఎన్నికలు
- ఉదయం 7 గంటల నుంచి 1 గంట వరకు ఓటింగ్.. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు
- సాయంత్రానికి విజేతల ప్రకటన.. ఉప సర్పంచ్ ల ఎన్నిక
- భారీ బందోబస్తు నడుమ పోలింగ్
- గ్రామాలకు చేరిన ఎన్నికల సామాగ్రి
- పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా యంత్రాంగం
- సమస్యాత్మ ప్రాంతాల గుర్తింపు
- భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు

వివరాలు 3 లో



# హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం

- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యలే బీఆర్ఎస్ అభ్యర్థుల విజయాలు
- స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి
- మాజీ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్ రెడ్డి, శశిధర్ రెడ్డిలు

8




ఇస్నాపూర్, ఇంద్రేశం

# మున్సిపాలిటీల్లో ఇష్టారాజ్యం

- పైసలు ఇస్తేనే ఫైలు కదిలేది..
- వయస్సు దాటిన విశ్రాంత ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్న బల్దియాలు
- అనుభవం ఉండడంతో అక్కడే తిష్ట..
- పై స్థాయి అధికారుల మద్దతుతో రిటైర్డ్ అయినా విధుల్లోనే
- అవినీతి అధికారులకు మార్గదర్శకులు వీరే..
- వెంచర్లపై పట్టు.. బిల్డర్లతో సత్సంబంధాలు...?
- చక్రం తిప్పుతున్న రిటైర్డ్ ఉద్యోగులు
- కోట్లకు పడగెత్తుతున్నా పట్టించుకోని ఉన్నతాధికారులు

4

గత తొమ్మిది నెలల క్రితం ఇస్నాపూర్, పాశమైలారం, చిట్కుల్, గ్రామాలను ఏకం చేస్తూ ఇస్నాపూర్ మున్సిపాలిటీ గా ప్రభుత్వం ప్రకటించింది. ఈ రెండు మున్సిపాలిటీల పరిధిలోని గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహించే కార్యదర్శి నుండి సిబ్బంది వరకు ఆయా మున్సిపాలిటీల్లో విధులను కేటాయించారు. ఇంతవరకు బాగానే ఉన్నా, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో మిగతా బాధ్యతలు నిర్వహించే కొందరిని తమ ఉద్యోగ నిర్వహణ సమయం ముగిసినా ఈ రెండు బల్దియాల్లో కమిషనర్లు వేతనాలు ఇస్తూ మరి విధులు నిర్వహింప చేసుకుంటున్నారు. దీంతో ఇక్కడ రిటైర్డ్ వయసు ముగిసిన ఉద్యోగులే రాజ గురువులుగా మారి చక్రం తిప్పుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ రెండు బల్దియాల పరిధిలో సదరు కమిషనర్లకు పూర్తి పట్టు లేకపోవడం, కొత్తగా రావడంతో వారికి వారి పరిధిలో పూర్తి పట్టు సాధించ లేకపోతున్నారు. దీంతో రిటైర్డ్ వయసు ముగిసిన ఉద్యోగులకు వరంగా మారిందనే చెప్పాలి. వీరు చెప్పిందే కమిషనర్లకు వేదం అన్నట్టు గా మారింది. వీరు ఆడిందే ఆట, పాడిందే పాటగా ఆయా బల్దియాల్లో పరిస్థితులు నెలకొన్నాయి. అయితే రిటైర్డ్ వయస్సు దాటిన ఉద్యోగులు ఈ రెండు బల్దియా ల్లో కమిషనర్ల ను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. (పటాన్ చెరు, సిరి న్యూస్)



# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం..

- మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం
- ఇంటింటి ప్రచారంలో పురం మౌనిక

**మనోహరాబాద్, డిసెంబర్ 10. సిరి న్యూస్ :** సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని కాళ్ళకల్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పురం మౌనిక రవీంద్ర ముదిరాజ్ ఓటర్లకు వివరించారు. బుధవారం వందలాది మంది మహిళలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి ప్రచారం చేపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి నేతత్వంలో మహిళల అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని ఓటర్లకు వివరించారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి నేతృత్వంలో సీఎం రేవంత్



రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేపడుతామని ఆమె తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం రూ 500లకే గ్యాస్ సిలిండర్లు, ఉచిత విద్యుత్ అందిస్తుందని ఓటర్లకు తెలిపారు. గ్రామంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఇందుకోసం తాను గెలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామంలో మరిన్ని సిసి రోడ్లు, మురికి కాలులతోపాటు తాగునీటి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గత ఐదేళ్ల కాలంలో తాను ఎంపీపీగా బాధ్యతలు చేపట్టి గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని అలాగే వ్యక్తిగతంగా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ అందించి ఆదుకున్నామన్నారు.

# కాంగ్రెస్ హామీలు ఏమయ్యాయి

- కూచారంలో

**వంటేరు ప్రతాపరెడ్డి ప్రచారం**

**మనోహరాబాద్, డిసెంబర్ 10. సిరి న్యూస్ :** మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామంలో బుధవారం రాష్ట్ర ఎఫ్ డి సి మాజీ చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి పర్యటించారు. గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మొద్దు సౌమ్య మహేందర్ కు మద్దతు తెలుపుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అబద్దాల పునాదుల మీద అసత్యపు హామీల మీద రాజ్యమేలుతున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో పూర్తిగా విఫలమైందని తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలైనా మహిళలకు 2500 వేలు, ఆసరా పింఛనైన వృద్ధులకు 4 వేలు, దివ్యాంగులకు 6 వేలు, ఆడబిడ్డల పెళ్ళికి తులం బంగారం, రైతు భరోసా 15 వేలు, నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు,



విద్యార్థినిలకు స్కూటీల పంపిణీ, విద్యా భరోసా కార్డు కింద ప్రతి విద్యార్థికి ఐదు లక్షల రూపాయలు, కౌలు రైతులకు 12 వేలు, కూలీ రైతులకు 12 వేలు, ఆటో డ్రైవర్లకు 12 వేలు ఇస్తామని అబద్ధపు హామీ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. అంతేకాకుండా రైతులకు యాసంగి పంటల సాగుకు యూరియా సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. నాణ్యమైన ఎరువులు అందించడంలో, రైతులకు 24 గంటల కరెంటు అందించడంలో పూర్తిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. సర్పంచ్ ఎన్నికలలో ఇంటికి వచ్చే కాంగ్రెస్ అభ్యర్థులను ఇచ్చిన హామీలపై నిలదీసి ప్రశ్నించాలని వంటేరు ప్రతాపరెడ్డి ప్రజలను కోరారు. కాంగ్రెస్ అంటేనే జూటపాటి అని అవినీతి అక్రమాలు అని తెలిపారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు మండల పార్టీ అధ్యక్షుడు ఇమాంపురం శేఖర్ గౌడ్ , నాయకుడు బిక్షపతి ముదిరాజ్, గ్రామ నాయకులు ఉదయ్ రంజన్ గౌడ్, వీరేష్ గౌడ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడే ఓటింగ్ కౌంటింగ్

## అభ్యర్థుల్లో ఉత్కంఠ

- ఉమ్మడి జిల్లాలో 20 మండలాల్లో పోలింగ్...
- సంగారెడ్డి జిల్లాలో 136 జీపీలు.. మెదక్ లో 144, సిద్దిపేట లో 163
- పలు గ్రామాలకు సర్పంచ్ ల ఏకగ్రీవం
- ఏకగ్రీవమైన జీపీలు మినహాయిస్తూ మిగతా గ్రామాల్లో ఎన్నికలు
- ఉదయం 7 గంటల నుంచి 1 గంట వరకు ఓటింగ్..
- మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు
- సాయంత్రానికి విజేతల ప్రకటన.. ఉప సర్పంచ్ ల ఎన్నిక
- భారీ బందోబస్తు నడుమ పోలింగ్
- గ్రామాలకు చేరిన ఎన్నికల సామాగ్రి
- పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా యంత్రాంగం
- సమస్యాత్మ ప్రాంతాల గుర్తింపు
- భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు





**ప్రత్యేక ప్రతినిధి, సిరి న్యూస్:** తొలి విడత పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట దాకా పోలింగ్ జరగనుంది. పోలింగ్ ప్రారంభానికి గంట ముందే ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. మధ్యాహ్నం పోలింగ్ ముగియగానే ఓట్ల లెక్కింపు మొదలుపెట్టి పూర్తి కాగానే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసిన వారిలో విజేతలను ప్రకటించనున్నారు. అదేరోజు ఉప సర్పంచ్ ఎన్నిక ఉంటుంది. ఏదైనా కారణం వల్ల వాయిదా పడితే మరుసటిరోజు ఆ ఎన్నికను చేపడతారు.

### మధ్యాహ్నం వరకు ఓటింగ్... ఆ తరువాత కౌంటింగ్...

ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుంది. మధ్యాహ్నం రెండు గంటలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అవుతుంది. సాయంత్రం నుంచి రాత్రి వరకు గ్రామాల్లో కొత్త సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. గ్రామ పంచాయతీల్లో గెలుపొందిన వారిలో మెజార్టీ వార్డు సభ్యుల మద్దతులో ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియను అధికారులు నిర్వహించనున్నారు. మెజార్టీ ఉన్న వార్డు సభ్యుడు ఉప సర్పంచ్‌గా ఎన్నికకానున్నారు.

### అన్ని ఏర్పాట్లు పూర్తి...

పోలింగ్ నిర్వహణ కోసం మండల కేంద్రాల్లోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి మధ్యాహ్నం బ్యాలెట్ బాక్స్‌లు, పేపర్లు, ఇతర సామగ్రిని తీసుకొని పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక వాహనాల్లో అధికార యంత్రాగం తరలి వెళ్ళారు. సాయంత్రం వరకు అన్ని పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకున్నారు. వీరికి పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు రక్షణ కల్పించారు. పర్యవేక్షణ కోసం ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలను సైతం ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు మౌలిక సదపాయాలు కల్పించారు. సాయంత్రం నుంచి రాత్రి వరకు సర్పంచ్, వార్డు సభ్యుల, ఉప సర్పంచ్ ఎన్నికల ఫలితాలు వెలువడుతుందటంతో గ్రామాల్లో రాజకీయ సందడి నెలకొననుంది. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

### సంగారెడ్డి జిల్లాలో...

మొదటి విడత ఎన్నికలు మొత్తం ఏడు మండలాల్లో జరుగనున్నాయి. గుమ్మడిదల, హత్నూర, కంది, కొండాపూర్, పటాన్చెరు, సదాశివపేట, సంగారెడ్డి మండలాల్లో పోలింగ్ జరగనుంది.. ఏడు మండలాల పరిధిలో 136 గ్రామ పంచాయతీలలకు గాను ఏడు పంచాయతీలు ఏకగ్రీమైనట్టు వెల్లడించారు. మిగతా 129 పంచాయతీలకు ఎన్నికలు జరుగనున్నాయి.

### సిద్ది పేట జిల్లాలో ఎన్నికల జరిగే మండలాలు ఇవే..

సిద్దిపేట జిల్లాలో గజ్వేల్ ,మర్కూర్, ములుగు, జగదేవ్పూర్, వర్గల్, రాయపోలు, దౌల్తాబాద్ మండలాలలోని పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. 163 గ్రామాల్లో పోలింగ్ జరగనుంది.. ఇందులో 14 గ్రామపంచాయతీలకు సర్పంచులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ప్రస్తుతం 149 గ్రామ పంచాయతీల సర్పంచ్ లకు ఎన్నిక నిర్వహించడానికి అధికారులు ఏర్పాటు చేశారు.

### మెదక్ జిల్లాలో ఆరు మండలాల్లో పోలింగ్...

మెదక్ జిల్లాలో స్థానిక సంస్థ ఎన్నికల్లో మొదటి విడతలో హవేలీఘన్పూర్, పాపన్నపేట, పెద్దశంకరంపేట, అల్లాదుర్గం, రేగోడ్, టేక్మాల్ మండలాల్లో ఎన్నికలు జరుగనున్నాయి. 6 మండలాల్లో 144 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి.. ఇందులో కొన్ని ఏకగ్రీవం అయినట్లు తెలుస్తోంది.



## ఇస్నాపూర్, ఇంద్రేశం...

# మున్సిపాలిటీల్లో ఇష్టారాజ్యం

### పైసలు ఇస్తేనే ఫైలు కదిలేది




- వయస్సు దాటిన విశ్రాంత ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్న బల్దియాలు
- అనుభవం ఉండడంతో అక్కడే తిష్ట..
- పై స్థాయి అధికారుల మద్దతుతో రిటైర్డ్ అయినా విధుల్లోనే
- అవినీతి అధికారులకు మార్గదర్శకులు వీరే..
- వెంచర్లపై పట్టు.. బిల్డర్లతో సత్సంబంధాలు...?
- చక్రం తిప్పుతున్న రిటైర్డ్ ఉద్యోగులు
- కోట్లకు పడగెత్తుతున్నా పట్టించు కోని ఉన్నతాధికారులు

**(పటాన్ చెరు, సిరి న్యూస్)** గత తొమ్మిది నెలల క్రితం ఇస్నాపూర్, పాశమైలారం, చిట్కుల్, గ్రామాలను ఏకం చేస్తూ ఇస్నాపూర్ మున్సిపాలిటీ గా ప్రభుత్వం ప్రకటించింది. అనంతరం గత కొన్ని నెలల తరువాత లక్డారం, రుద్రారం గ్రామాలను ఇస్నాపూర్ మున్సిపాలిటీలో విలీనం చేశారు. దీంతో పాటు గత ఆరు నెలల క్రితం ఇంద్రేశం కేంద్రంగా బచ్చు గూడెం, రామేశ్వరం బండ, ఐనోల్, చిన్న కంజర్ల, పెద్ద కంజర్ల గ్రామాలను విలీనం చేస్తూ ఇంద్రేశం మున్సిపాలిటీగా మార్చారు. కాగా ఈ రెండు మున్సిపాలిటీల పరిధిలోని గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహించే కార్యదర్శి నుండి సిబ్బంది వరకు ఆయా మున్సిపాలిటీల్లో విధులను కేటాయించారు. అయితే కార్యదర్శి స్థాయి అధికారులకు పట్టణ ప్రణాళిక విభాగం, పారిశుధ్య భాగంతో పాటు తదితర విభాగాల్లో తాత్కాలిక విధులు కేటాయించారు. ఇంతవరకు సమంగా ఉన్నా, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో మిగతా బాధ్యతలు నిర్వహించే కొందరిని తమ ఉద్యోగ నిర్వహణ సమయం ముగిసినా ఈ రెండు బల్దియాల్లో కమిషనర్లు వేతనాలు ఇస్తూ మరి విధులు నిర్వహింప చేసుకుంటున్నారు. దీంతో ఇక్కడ రిటైర్డ్ వయసు ముగిసిన ఉద్యోగులే రాజ గురువులుగా మారి చక్రం తిప్పుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ రెండు బల్దియాల పరిధిలో సదరు కమిషనర్లకు పూర్తి పట్టు లేకపోవడం, కొత్తగా రావడంతో వారికి వారి పరిధిలో పూర్తి పట్టు సాధించ లేకపోతున్నారు. దీంతో రిటైర్డ్ వయసు ముగిసిన ఉద్యోగులకు వరంగా మారిందనే చెప్పాలి. వీరు చెప్పిందే కమిషనర్లకు వేదం అన్నట్టు గా మారింది. వీరు ఆడిందే ఆట, పాడిందే పాటగా ఆయా బల్దియాల్లో పరిస్థితులు నెలకొన్నాయి. అయితే రిటైర్డ్ వయస్సు దాటిన ఉద్యోగులు ఈ రెండు బల్దియా ల్లో కమిషనర్ల ను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

## కోట్లకు పడగెత్తిన మార్గదర్శకులు

కాగా గతంలో గ్రామ పంచాయతీలో విధులు నిర్వహించిన రిటైర్డ్ వయసు దాటిన ఉద్యోగులు కోట్లకు పడగెత్తినట్లు బహిరంగ ఆరోపణలు విని పిస్తున్నాయి. అంతే కాకుండా వారు విధులు నిర్వహించిన గ్రామ పంచాయతీ పరిధి లోని ప్రతి లేఔట్ల లో ప్లాట్లు ఉన్నట్లు ఆరోపణలు కూడా లేక పోలేదు. అంతే కాకుండా వ్యవసాయ భూములు తో పాటు స్థిరాస్తులు సైతం భారీగా కూడ పెట్టుకున్నట్లు బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. ఈ రిటైర్డ్ వయస్సు దాటిన ఉద్యోగుల్లో ఓ గ్రామ పంచాయతీకి చెందిన ఉద్యోగి తన సోదరుడు రిటైర్మెంట్ అయినా తాను మాత్రం ఇంకా ఉద్యోగంలో కొనసాగడం శోచనీయం.

## వెంచర్లపై పట్టు.. బిల్డర్లతో సత్సంబంధాలే కారణమా.?

కాగా ఈ రెండు మున్సిపాలిటీల్లో రిటైర్డ్ వయస్సు దాటిన ఉద్యోగులను కొన సాగించు కోవడంలో మున్సిపల్ అధికారుల ముందు చూపు ఉన్నట్లు తెలుస్తుంది. అయితే రిటైర్డ్ వయసు దాటిన ఉద్యోగులు వెంచర్ల యాజమాన్యాలు, బిల్డర్ల తో సత్సం బంధాలు కలిగి ఉండడమే అందుకు ప్రధాన కారణంగా తెలుస్తుంది. అయితే గతంలో గ్రామ పంచాయతీలుగా ఉన్నప్పుడు సదరు బిల్డర్లు, వెంచర్ల యాజమా న్యాలు గ్రామపంచాయతీ ముడుపుల రూపాన ఎంతేంత ఇచ్చారు.? అంటూ విచారణ జరిపి వారి లోసుగుల ను పట్టి ధర నిర్ణయిస్తున్నట్లు తెలుస్తుంది. . అంతేకా కుండా సదరు రిటైర్డ్ వయస్సు దాటిన ఉద్యోగులు బిల్లుల వసూళ్లలో సైతం చేతి వాటం ప్రదర్శించినట్లు తెలుస్తుంది. బిల్డర్ల తో వీరికి సత్సంబంధాలు ఎంతలా ఉన్నాయంటే ఏ కాలనీలో ఇంటి నెంబర్ చెస్తే ఆ ఇంటి యజమాని పేరు సదరు రిటైర్డ్ వయస్సు దాటిన ఉద్యోగి టక్కుమని చెప్పే స్థాయిలో ఉన్నారంటేనే వారు ఎంత వరకు పాతుకు పోయారో అర్థమౌతుంది.

## అవినీతి అధికారులకు మారదర్శకులు

రిటైర్డ్ వయస్సు దాటిన ఉద్యోగులు తాము గతంలో విధులు నిర్వహించిన గ్రామ పంచాయతీ ల్లో అక్కడి పరిస్థితులను పూర్తిగా తమ మార్గ దర్శకత్వంలో నడిచే విధంగా వ్యవస్థను సృష్టించుకుని అక్కడ వారు రాజ్య మేలుతు న్నట్లు వాదన ప్రచారంలో ఉంది. అయితే ఈ వయసు దాటిన ఉద్యోగులు ఈ పనికి ఇంత అని ధర నిర్ణయిస్తు న్నట్లు బహిరంగ విమర్శలు ఉన్నాయి.





# తుమ్మల పుష్పలత గెలుపు కోసం..

- కాళ్లకల్ లో వంటేరు వంటేరు ప్రతాప్ రెడ్డి గడపగడపకు ప్రచారం
- హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ ను ఓడించాలి

**మనోహరాబాద్, డిసెంబర్ 10. సిరి న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి మోసం చేసిందని ఇందుకోసం సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపే అభ్యర్థులను ఓడించి టిఆర్ఎస్ మద్దతుదారులను గెలిపించుకోవాలనీ రాష్ట్ర అటవీ అభివృద్ధ చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి ప్రజలను కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా బుధవారం మండలంలోని కాళ్ళకల్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తుమ్మల పుష్పలత వెంకటేశ్వరరావు యాదవ్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో పుష్పలతను సర్పంచ్ గా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. రెండేళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముదు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. కాలకల్ అభివృద్ధి కావాలంటే టిఆర్ఎస్ అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపించుకోవాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరికి వ్యక్తిగతంగా అన్ని విధాలా ఎల్లవేళలా ఆపద సమయంలో సహాయ సహకారాలు అందించి తోడ్పాటునిస్తుందని ఆయన ప్రజలకు వివరించారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో నే కాళ్ళకల్ అభివృద్ధి చెందిందని తెలిపారు. ఈ రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు కాలేవని ప్రజలకు తెలిపారు. అప్పటి మాజీ మంత్రి హరీష్ రావు కృషి ఫలితంగా సీఎం కేసీఆర్ సహకారంతో పరిశ్రమలకు భూములు ఇచ్చిన రైతులకు గత మూడేళ్ల క్రితం ఇంటి స్థలాలు అందజేసిన ఘనత టిఆర్ఎస్ పార్టీకే దక్కిందని వివరించారు. సర్పంచ్ తో పాటు వార్డులలో టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ ప్రచారంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనా యాదవ్, తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, స్థానిక నాయకులు గుజ్జల స్వామి, అజమ్ , బాలు యాదవ్ తో పాటు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# బీటెక్ విద్యార్థి దారుణ హత్య

- కూతురిని ప్రేమిస్తున్న యువకుడిని ఇంటికి తీసుకెళ్లి..
- పెళ్లి విషయం మాట్లాడదామని పిలిచి బ్యాట్ తో కొట్టి హత్య
- యువతి కుటుంబ సభ్యులపై కేసు నమోదు
- దర్యాప్తు చేస్తున్న పోలీసులు
- వివరాలు వెల్లడించిన సీఐ నరేష్







**అమీన్ పూర్, డిసెంబర్ 11 (సిరిన్యూస్) :** కూతురుని ప్రేమిస్తున్నాడనే కక్షతో యువకుడిని ఇంటికి పిలిపించి హత్య చేసిన దారుణ సంఘటన రమ్మీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పెళ్లి గురించి మాట్లాడుదామని ఇంటికి పిలిచి అత్యంత పాశవికంగా దాడి చేసి హత్య చేసిన యువతి కుటుంబ సభ్యులు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు. సీఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం అమీన్ పూర్ పరిధిలోని సృజన లక్ష్మీ నగర్ కు చెందిన యువతి శ్రీజ హైదరాబాద్ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్ కళాశాలలో ఇంజినీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్న జ్యోతి శ్రవణ్ సాయి అలియాస్ శివ (20) గత కొన్ని ఏళ్లుగ ప్రేమించుకున్నారు, ఇద్దరూ ప్రగతి నగర్ లో పదో తరగతి కలిసే చదువుకున్నారు. అప్పటి నుంచి వారి మధ్య సాన్నిహిత్యం ప్రేమగ మారింది. జ్యోతి శ్రవణ్ సాయి కుత్బుల్లాపూర్ లో బంధువుల ఇంట్లో ఉండి చదువుకుంటు ప్రేమలో ఉన్నారు, వీరి ప్రేమ వ్యవహారం సదరు యువతీ కుటుంబీకులకు కొన్నాళ్ల క్రితం తెలిసింది. దాంతో సాయితో పాటు తమ కూతురుని హెచ్చరించారు. ఇద్దరూ మాట్లాడుకోవద్దని షరతులు విధించారు. తమ అమ్మాయి జోలికి వస్తే చంపుతామని పలుమార్లు బెదిరించినా వారు వినలేదు. బెదిరిస్తే ఫలితం లేదని భావించిన యువతి కుటుంబ సభ్యులు చదువులయ్యాక పెళ్లి చేస్తామంటూ నచ్చజెప్పారు. అప్పటి వరకు ప్రేమకు దూరంగా ఉండాలని కోరారు. అయినప్పటికీ సాయి, యువతి వైఖరిలో మార్పు రాకపోవడంతో యువతి కుటుంబీకులు జ్యోతి శ్రవణ్ సాయిపై కక్ష కట్టారు. అతన్ని అంతమొందించాలని ప్లాన్ చేశారు. తమ కూతురుని ఇచ్చి పెళ్లి చేసేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, ఇంటికి వస్తే ఆ విషయంపై చర్చిద్దామని సాయికి మంగళవారం ఫోన్ చేసి పిలిచారు. వారి మాటలను నమ్మిన యువకుడు నిన్న యువతి ఇంటికి వచ్చాడు. సాయి ఇంట్లోకి అడుగుపెట్టగానే ఆమె కుటుంబీకులు ఒక్కసారిగ అతడిపై మూకుమ్మడిగ ఇరువురిపై దాడి చేశారు. క్రికెట్ బ్యాట్ తో కొట్టడంతో సాయి తల, పక్కటెముల్లో తీవ్ర గాయాలయ్యాయి, శ్రీజ కూడా చేయి విరిగి ఇరువురు గాయాల పాలవ్వగ. రక్తస్రావం అయిన సాయి శ్రవణ్ ను ఇంట్లోనే బంధించి, చెయ్యి విరిగిన శ్రీజను ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. ఇంటికి వచ్చిన శ్రీజ తల్లిదండ్రులకు సాయి శ్రవణ్ అపస్మారక స్థితిలో ఉండగా యువతి కుటుంబీకులు మంగళవారం రాత్రి సాయిని కూకట్ పల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్సకై తరలించారు. వైద్యులు పరిశీలించి సాయి బ్రెయిన్ డెడ్ అయినట్లుగా నిర్ధారించారు. సాయి బంధువుల ఫిర్యాదు మేరకు అమీన్ పూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపిన అమీన్ పూర్ సిఐ నరేష్.

# పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలి



## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

**ప్రత్యేక ప్రతినిధి, సిరి న్యూస్** ః గ్రామాల్లో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో భాగంగా స్థానిక సంస్థల మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య బుధవారం సందర్శించారు. ఏడు మండలాల పరిధిలో 136 గ్రామ పంచాయతీలలకు గాను ఏడు పంచాయతీలు ఏకగ్రీ మైనట్టు వెల్లడించారు. మిగతా 129 పంచాయతీలకు ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి విడతలో భాగంగా నేడు జరుగనున్న పోలింగ్‌లపై ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో ఈ నెల 11, 14, 17 తేదీల్లో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లేటపుడు ఓటరు గుర్తింపు కార్డు లేని పక్షంలో ఇతర 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒక గుర్తింపు కార్డును తమ వెంట తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు.

### గుర్తింపు కార్డులు ఇవే...

1) ఆధార్ కార్డు , 2) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు, 3) ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/ బ్యాంక్ పాస్ బుక్

4) కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, 5) డ్రైవింగ్ లైసెన్స్ , 6) పాన్ కార్డ్ , 7) ఫోటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధృవీకరణ పత్రాలు, 8) ఇండియన్ పాస్పోర్ట్, 9) ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, 10) కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు, 11)ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు, 12) దివ్యాంగుల గుర్తింపు కార్డు, 13) పట్టాదార్ పాస్ పుస్తకం, 14) రేషన్ కార్డు , 15) ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం, 16) ఫ్రీడం ఫైటర్ ఐ.డీ కార్డ్, 17) ఆర్.జి.ఐ.ద్వారా జారీ చేయబడిన ఎన్.పీ.ఆర్ స్మార్ట్ కార్డు, 18) ఎంపీలకు జారీ చేయబడిన గుర్తింపు కార్డు ఓటర్లు పై వాటిలో ఏదైనా ఒక గుర్తింపు కార్డును చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.




## బాధ్యతగా ఓటు వేయాలి
## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో బాధ్యతగా మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. జిల్లాలో మొదటి విడతలో 6 మండలాల్లో 144 గ్రామ పంచాయతీలకు 411 మంది సర్పంచ్ అభ్యర్థులుగా పోటీలో ఉన్నారన్నారు. అలాగే 1068 వార్డులకు గాను 2426 మంది వార్డు సభ్యులు బరిలో ఉన్నారని తెలియజేశారు. మొత్తం 1292 పోలింగ్ కేంద్రాలు, 14 21 పిఓ లు, 1529 ఓపిఓలు, 155 మంది రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించినట్టు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలు సిబ్బంది ఎన్నికల సామాగ్రితో చేరుకున్నట్లు తెలిపారు. వెబ్ కాస్టింగ్ కెమెరాలతో పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.



## భారీ పోలీస్ బందోబస్తు...
## జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ జిల్లాలో ఎన్నికలు జరగబోయో పంచాయతీల్లో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తునట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, అదనపు ఎస్పీ మహేందర్ అన్నారు. జిల్లా ప్రజలందరూ ఎన్నికలను ప్రజాస్వామ్య పండుగగా భావించి, ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మెదక్ జిల్లా పరిధిలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. విజయోత్సవ ర్యాలీలు నిషేధం అన్నారు. బ్యాలెట్ బాక్సులు, తదితర ఎన్నికల సామాగ్రిని ప్రత్యేక బస్సుల్లో పోలీసు బలగాల మధ్య పోలింగ్ కేంద్రాలకు తరలించారు.





## పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

జిల్లాలో జరగనున్న స్థానిక సంస్థల మొదటి విడుత ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. నేడు జిల్లాలోని 7 మండలాల పరిధిలో జరగనున్న తొలివిడత ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్నిరకాల భద్రత ఏర్పాట్లను చేసినట్లు ఎస్పీ వివరించారు. 129 గ్రామాలను 31 రూట్స్ గా విభజించి, సివిల్, ఆర్మ్డ్ సుమారు 1100 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించనున్నామని అన్నారు. గత ఎన్నికల్లో అల్లర్లు సృష్టించిన, చెడు నడత గల 1375 మందిని సత్ప్రవర్తన కోరుతూ.. ముందస్తుగా బైండోవర్ చేసినట్లు చెప్పారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకునేందుకు అభ్యర్థులు, రాజకీయ నాయకులు, ప్రజలు పోలీసు వారికి సహకరించాల్సిందిగా ఎస్పీ సూచించారు.







## మెదక్ నియోజకవర్గాన్ని
# అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- వ్యాపార వాణిజ్య రంగాల్లో ముందుకెళ్తున్న మెదక్
- మెదక్ లో పెద్దపెద్ద షాపింగ్ మాల్స్ రావడం అభినందనీయం
- హైదరాబాద్ వెళ్లకుండా అన్ని ఇక్కడే దొరుకుతాయి
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు
- కిసాన్ షాపింగ్ మాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ

**మెదక్ ప్రతినిధి:డిసెంబర్ 10 (సిరి న్యూస్) :** మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. వ్యాపార వాణిజ్య రంగాల్లో మెదక్ పట్టణం ముందుకెళ్తుందన్నారు. మెదక్ ఎంపి రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తో కలిసి మెదక్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కిసాన్ షాపింగ్ మాల్ ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే మెదక్ పట్టణానికి షాపింగ్ మాల్స్ వస్తున్నాయని, తద్వారా మెదక్ ప్రాంత ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన వస్త్రాలు లభిస్తాయన్నారు. మాల్స్ ఏర్పాటు ద్వారా ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు అభిస్తున్నాయన్నారు. ఇకపై వస్త్రాల కోసం హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఎంపి రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి లు మాట్లాడుతూ మెదక్ లో కిసాన్ షాపింగ్ మాల్ నెలకొల్పడం అభినందనీయమన్నారు. తక్కువ ధరకే బ్రాండెడ్ బట్టలు లభిస్తాయని తెలిపారు.కిసాన్ యాజమాన్యానికి వ్యాపారంలో 66 సంవత్సరాల అనుభవం ఉందన్నారు. ఇప్పటికే 12 బ్రాంచిలు ఏర్పాటు చేశామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ అన్నారు.వారసత్వంగా వ్యాపారం దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. రైతుల బట్టల నుంచి ప్రారంభమైన కిసాన్ షాపింగ్ మాల్ ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ చేస్తూ తమ కుమారులు ముందుకు సాగుతున్నరన్నారు. ప్రముఖ యాంకర్ అనసూయ కిసాన్ షాపింగ్ మాల్ లో సందడి చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, వైస్ చైర్మన్ రాగి అశోక్, బీజేపీ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్, ఆయా పార్టీల నాయకులు అరుణార్తి వెంకట రమణ, బొజ్జ పవన్, గంగాధర్,బట్టి సులోచన, కృష్ణ, దొంతి లక్ష్మి, బట్టి సులోచన,గడ్డం శ్రీనివాస్, నందా రెడ్డి,కాశీనాథ్, వెలములా సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.







# ఏకగ్రీవ గ్రామపంచాయతీలకు ఎన్నిక ధ్రువపత్రాలు అందజేత

- ఉపసర్పంచ్ ల ఎన్నికలు



**కౌడిపల్లి డిసెంబర్ 10 ( సిరి న్యూస్) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీలకు బుధవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల ధ్రువ పత్రాలను ఆయా పంచాయతీలలో ఏకగ్రీవమైన సర్పంచ్, ఎన్నుకున్న ఉపసర్పంచ్, పాలకవర్గానికి అందజేశారు. ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలు కన్నారం గ్రామం, ధర్మసాగర్ గేటు తండా ,శేరి తండా ,కుషన్ గడ్డ తండా, హరిచంద్ తండా, పీర్యా తండా, మట్టి చెట్టు తండా నూతన పాలాగ వర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నూతన పాలకవర్గం ప్రజలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## యూవత సర్పంచ్
# విధులు తెలుసుకో

**చేగుంట, డిసెంబరు 10, సిరి న్యూస్) :** గ్రామాల్లో పంచాయతీఎన్నికల సందడి నెలకొంది. తొలివిడత పోలింగ్ జరిగేగ్రామాల్లో ఉదయం, సాయంత్రం అనే తేడా లేకుండా పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి అనుచరులు.. వీధుల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. పంచాయతీ రాజ్ చట్టం సర్పంచ్ లు తమఅధికారాలతో పాటు వారు నిర్వర్తించాల్సిన బాధ్యతలను స్పష్టంగా నిర్వచించింది. విధి నిర్వహణలో సర్పంచ్ లకు విశేష అధికారాలు కట్టబెట్టింది. ఆ కారణంగా కోర్టులో కేసులు వేసేందుకు వీల్లేకుండా వారికీ రక్షణ సైతం కల్పించింది.

### సర్పంచ్ బాధ్యతలు

గ్రామం లో సామూహిక మరుగుదొడ్ల ఏర్పాటు, బావుల మరమ్మతులు, పూడికతీత, జనన, మరణాల నమోదు వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు, శ్మశానవాటికల నిర్వహణ, అనాథ శవాల దహన సంస్కారాలు. పశువుల దొడ్ల ఏర్పాటు, ధర్మశాలలు, అతిథి గృహాల నిర్మాణం, వాటి నిర్వహణ. గ్రామం లో రహదారుల, వీధులలో మొక్కల పెంపకం, విద్య, ఆరోగ్య, విద్యాభివృద్ధి, వ్యాయామశాల, పిల్లలకు ఆటస్థలలు ఏర్పాటు, వాటి నిర్వహణ. పంచాయతీ భవనాల నిర్మాణం, మరమ్మతులు, పంచాయతీ రోడ్లు, కల్వర్టులు నిర్వహణ. శుభ్రం చేయించడం, వీధి దీపాల ఏర్పాటు, వాటి నిర్వహణ. మురుగు కాల్వల నిర్మాణం, మరమ్మతులు, వీధులు గ్రామ స్థాయి గ్రంథాలయాల ఏర్పాటు, వ్యవసాయ విధానాల మెరుగుపై ప్రచార కార్యక్రమాల నిర్వహణ సహకార వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, జాతరలు నిర్వహణ. ప్రకృతి వైపరీత్యాల్లో వారికి సాయం, కుల, మత వివక్ష లేకుండా జీవనం గడిపేలా గ్రామస్థులను ప్రోత్సహించడం.




# మనస్థాపానికి గుర్రై ఆస్పత్రి పాలైన సర్పంచ్ అభ్యర్థి భర్త

- పార్టీ నాయకులు మమ్మల్ని ఒంటరి చేశారు
- కాలకల్ సర్పంచ్ అభ్యర్థి నత్తి అనిత ఆరోపణ



**మనోహరాబాద్, డిసెంబర్ 10. సిరి న్యూస్) :** పార్టీ నాయకులు మమ్మల్ని ఒంటరి చేసి వదిలేసారని అలాగే కొంతమంది వ్యక్తులు ఇబ్బందులకు గురి చేయడంతో పాటు పార్టీ నాయకుల సపోర్టు లేకపోవడంతో మనస్థాపానికి గుర్రైన సర్పంచ్ అభ్యర్థి భర్త ఆసుపత్రి పాలైన ఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం మేజర్ గ్రామపంచాయతీ కాళ్ళకల్లో బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కరాటే మల్లేష్ ముదిరాజ్ మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నాడు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కరాటే మల్లేష్ ముదిరాజ్ సతీమణి నత్తి అనితను పార్టీ నాయకులు బలపరిచారు. నామినేషన్ వేసిన నుండి మొదలుకొని నేటి వరకు తనతో పాటు తన భర్త మల్లేశం, తమ ఇద్దరు కూతుర్లు, మరో ముగ్గురు నాయకులు మాత్రమే ప్రచారం నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. పార్టీలో పెద్ద పోస్టులు ఉన్న నాయకులు మాత్రం తమకు సపోర్టు చేయకుండా లోలోపల, బహిర్గతంగా బిజెపి నాయకులు ఇతర పార్టీ అభ్యర్థులకు ప్రచారాలు చేస్తున్నారని సర్పంచ్ అభ్యర్థి అనిత ఆరోపించారు. ఈ విషయమై మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను గత ఐదు రోజుల క్రితం కలిసి పరిస్థితి వివరించామని తెలిపారు. అలాగే కొంతమంది వ్యక్తులు కూడా తన భర్తను ఇబ్బందులకు గురి చేయడంతో మనస్థాపాన్ని గుర్రై బిపి అధికం కావడంతో ఆస్పత్రి వాళ్ళయ్యాడని అనిత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో అతని సతీమణి సర్పంచ్ అభ్యర్థి అనిత తో పాటు కూతుర్లు ఆందోళనకు గురవుతున్నారు.

# 8 గ్రామ పంచాయతీలకు సర్పంచ్ ఎన్నికలు



- ముగిసిన ఎన్నికల ప్రచారం
- ఎన్నికల ప్రక్రియకు ఏర్పాట్లు
- 8 గ్రామాల సర్పంచ్ 66 వార్డ్ మెంబర్ స్థానాలకు ఎన్నికలు

**గుమ్మడిదల రూరల్, డిసెంబర్ 10 (సిరి న్యూస్):**<స్థానిక సంస్థ ఎన్నికలలో భాగంగా గుమ్మడిదల మండలంలోని మంబాపూర్, నల్లవల్లి, కొత్తపల్లి, నాగిరెడ్డిగూడెం, రామ్ రెడ్డి బావి, వీరారెడ్డిపల్లి, కానుకుంట అనంతారం గ్రామపంచాయతీలలో సర్పంచ్ ఎన్నికలకు సిద్ధమైనాయి. 8 సర్పంచ్ స్థానాలు, 66 వార్డు మెంబర్లకు గురువారం జరిగే ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం నాడు మండల కేంద్రమైన గుమ్మడిదలలోని మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణంలో ఎన్నికల నిర్వహణ సంబంధించిన మెటీరియల్ ను తీసుకొని పోయారు. వారికి కేటాయించిన గ్రామాలలో పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రక్రియ పనులను ప్రారంభించారు. 8 గ్రామ పంచాయతీలలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియను మండలాధికారులు తగు చర్యలు తీసుకొని ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్లకు ఇలాంటి ఇబ్బందులు వెళ్లకుండా తగిన చర్యలు తీసుకున్నారు.

**సర్పంచ్ ఎన్నికల ప్రచారానికి తెర**

గురువారం జరిగే ఎన్నికల ప్రచారం సందర్భంగా బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం ముగిసింది. గ్రామాలలో పోటీ చేసి సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు సభ్యులు గత నాలుగు రోజులుగా ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని వారికి మద్దతుగా నియోజకవర్గం స్థాయి నాయకులు ప్రచారం నిర్వహించారు.

**ఏరులై పారిన మద్యం డబ్బు**

సర్పంచ్ ఎన్నికల సమయం సమీపించిన సందర్భంగా బుధవారం రాత్రి ఓటర్లను మంచిగా చేసుకుని ఎందుకు మద్యం, డబ్బును విచ్చలవిడిగా పంపిణీ చేశారు. రాత్రి సమయంలో ఓటర్లను తన వైపు తింపుకునే ప్రయత్నంలో భాగంగా కొంతమంది డబ్బుతో పాటు మద్యం పంపిణీ చేసి మచ్చగా చేసుకున్నారు.

## అభ్యర్థులు ఎన్నికల ఖర్చులు రికార్డులో పొందపరచాలి

- ఎంపీడీవో మధులత



**నర్సాపూర్ డిసెంబర్ 10 (సిరి న్యూస్) :** స్థానిక ఎన్నికల సందర్భంగా మూడో విడతలో భాగంగా నర్సాపూర్ మండలంలో వివిధ గ్రామాలలో పోటీ చేస్తున్న వార్డ్ మెంబర్,సర్పంచ్ అభ్యర్థులకు ఏజెంట్ పత్రాలు ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డ్ నెంబర్లుకు సర్పంచులకు నియామక పత్రాలు ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు అందించారు అనంతరం ఎంపీడీవో మధులత మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు పాటిస్తూ అభ్యర్థులు ప్రచారం చేసుకోవాలని ఎన్నికల సంఘం సూచన మేరకు అభ్యర్థులు నిర్ణయించిన ఖర్చు కంటే ఎక్కువగా చేయరాదు అని రోజువారి ఎన్నికల ఖర్చులను రికార్డులు పొందపరిచి నిర్ణీత సమయంలో ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలి అని సూచనలు చేశారు ఎమ్మార్వో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున మద్యం డబ్బులు పంపిణీ చేయరాదు ఎక్కడైనా పంపిణీ చేసినట్టు మా దృష్టికి వస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు



## హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం

- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యలే బీఆర్ఎస్ అభ్యర్థుల విజయాలు
- స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి
- మాజీ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్ రెడ్డి,శశిధర్ రెడ్డిలు

**నిజాంపేట, డిసెంబరు 10 (సిరి న్యూస్):** ప్రజా సమస్యలను గాలికొదిలేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, శశిధర్ రెడ్డిలు అన్నారు. మెదక్ జిల్లా నిజాంపేట మండల నాయకులతో కలసి బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వెల్దుర్తి. శ్రీకాంత్ గౌడ్, వార్డు సభ్యుల గెలుపు కోసం వారి తరపున మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో ఏ గ్రామానికి వెళ్లినా



బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే కనబడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలే బీఆర్ఎస్ అభ్యర్థుల విజయాలుగా మారనున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేండ్లు గడుస్తున్నా,ఏఒక్క పథకాన్ని సక్రమంగా అమలు చేయలేక పోయిందని విమర్శించారు. నేడు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలు గుర్తిస్తున్నారని, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల క్రితం మోసపూరితమైన వాగ్దానాలు చేసి ప్రజల ఓట్లను దండుకొని ఆ తర్వాత మొండి చేయి చూపిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చకుండా ప్రజలను వంచించిందని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో వాగ్దానం చేసిన ఆరు గ్యారంటీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ఈ సర్పంచ్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపిన సర్పంచ్ అభ్యర్థులకు ఓటేసి బారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో నిజాంపేట్ పట్టణ పార్టీ అధ్యక్షులు,నాగరాజు, పిఏసిఎస్ చైర్మన్. బాపురెడ్డి, మాజీ కోఆప్షన్ అబ్బుల్, మాజీ సర్పంచ్ తిరుమల్ గౌడ్,మాజీ ఎంపిటిసి వెంకటస్వామి, బిఆర్ఎస్ నాయకులు స్వామి గౌడ్,లచ్చపేట రామగౌడ్, లక్ష్మణ్,మహమ్మద్ పజిల్ తదితరులు పాల్గొన్నారు.





## పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- నేడు పంచాయతీ ఎన్నికల పోలింగ్
- మండలంలో 152 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు



**అల్లాదుర్గం. (సిరి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గురువారం పంచాయతీ ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధం చేసినట్లు డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్లాదుర్గం మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు ఎన్నికలలో భాగంగా 152 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, ఈ పోలింగ్ కేంద్రాలకు 152 ప్రొసీడింగ్ అధికారులను, సహాయ సిబ్బందిని నియమించినట్లు వివరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సంబంధిత అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పర్యవేక్షించాలని, పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని తెలిపారు.

**పోలింగ్ కేంద్రాలకు తరలిన ఎన్నికల సామాగ్రి**

అల్లాదుర్గం మండల పరిధిలోని 16 గ్రామపంచాయతీలకు 152 పోలింగ్ కేంద్రాలకు, ఎన్నికల సామాగ్రిని అధికారులు సామాగ్రిని పంపిణీ చేశారు. పోలింగ్ కేంద్రాలకు నియామకమైన అధికారులు పోలింగ్ సామాగ్రితో తమ కేటాయించిన గ్రామాలకు పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య తరలి వెళ్లారు.





# రసవత్తరంగా జీపీ ఎన్నికలు

## ఎన్నికలలో యువత పోటీ చేయడం శుభ పరిణామం

**నార్సింగి, డిసెంబర్ 10 (సిరి న్యూస్) :** గ్రామ పంచాయతీ ఎన్నికల రెండవ విడత ప్రచారం చివరి దశకు చేరుకుంది. నార్సింగి మండలం లో మొత్తం 9 గ్రామ పంచాయతీలు ఉండగా సర్పంచ్ అభ్యర్థి బరిలో మొత్తం 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. గతంతో పోలిస్తే మండలం లోని 9 సర్పంచ్ స్థానాలకు గాను 4 గ్రామాల రిజర్వేషన్లు మారగా రెండు తండాలను కలుపుకుని మొత్తం 5 స్థానాలు యథాతథం గా ఉన్నాయి. రిజర్వేషన్లలో మార్పు లేని చోట తాజా మాజీలు పోటీలో ఉండి పోటీని రసవత్తరంగా మార్చగా, మారిన చోట కొత్త వాళ్లు గెలిచి పదవి దక్కించుకోవాలని పట్టుదలతో మంచి ఊపులో ఉన్నారు. ఎన్నో ఏళ్లుగా సర్పంచ్ పదవి పొందాలని ఆశతో ఎదురు చూస్తూ తమదైన శైలిలో ప్రజలలో ఉంటూ, సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్న కొందరికి రిజర్వేషన్లు అనుకూలించక నిరాశ ఎదురైంది. జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ స్థాయి గల నాయకులు సైతం స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా రిజర్వేషన్ అనుకూలించక పోతే ఎలా అని మదన పడుతూ ఉంటే కనీసం వార్డు సభ్యుడిగా నైనా గెలిచి ఉప సర్పంచ్ పదవిని దక్కించుకోవాలని వార్డు సభ్యుడిగా పోటీలో నిమగ్నమైన వారు మరి కొందరు.

### మండల హెడ్ క్వార్టర్ పై పట్టు కోసం హేమాహేమీల మధ్య పోరు

మండల హెడ్ క్వార్టర్ లో సర్పంచ్ స్థానం బీసీ మహిళకు కేటాయించారు. అయితే ఇక్కడ హేమా హేమీలు అయిన నాయకులు తమ మహిళలను పోటీలో నిలిపారు. మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేశ్ గౌడ్ ఎంపీటీసీ గా పదవీ బాధ్యతలు చేపట్టిన తన భార్య ఆకుల సుజాత గౌడ్ కు సర్పంచ్ బరిలో నిలుపగా, గౌడ కులస్తుడు అయిన గౌడ సిద్దా గౌడ్ తన భార్య గౌడ సావిత్రి ను నిలపడం తో చర్చనీయాంశం అవుతుంది. కాంగ్రెస్ పార్టీ మద్దతు అభ్యర్థిగా టీపీసీసీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఈరప్ప యాదగిరి యాదవ్ తన భార్య ఈరప్ప జ్యోతి నీ పోటీలో ఉంచగా, బీజేపీ మండల అధ్యక్షుడు శిర్న చంద్రశేఖర్ (ఓసీ) తన మరదలు శిర్న సంధ్య (బీసీ) తో సర్పంచ్ స్థానానికి సమరశంఖాన్ని పూరించారు.

ఇక ఈ హేమాహేమీల పోరులో నార్సింగి పట్టణ కేంద్ర ప్రజలు ఎవరిని గద్దె నెక్కిస్తారో వేచి చూడాల్సిందే.

### "మాజీలు" ఈ ఎన్నికలలో ఎవరు ఎక్కడ

మాజీ ఎంపీపీ చిందం సబితా రవీందర్ తన గ్రామమైన వల్లూరు లో సర్పంచ్ కోసం పోటీ చేస్తున తన మామ చిందం మహిపాల్ గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం చేస్తుండగా, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పిప్పిరి వినోద్ కుమార్ స్వయంగా పోటీ చేస్తూ తన అదృష్టాన్ని పరీక్షించుకొంటున్నారు. ఇదిలా ఉండగా తాజా మాజీ వైస్ ఎంపీపీ సుజాత శంకర్ తన గ్రామం జప్తి శివునూరు లో సర్పంచ్ బరిలో ఉన్నారు. తాజా మాజీ ఎంపీటీసీ సంతోష గోండా స్వామి శేరిపల్లి సర్పంచ్ బరిలో నిలిచారు. ఏదేమైనా గానీ ఈ నెల 14 న జరగబోయే ఎన్నికలు మండల వ్యాప్తంగా ఆసక్తి రేపుతున్నాయి.

### పోటీకి మేము సైతం అంటూ తలపడుతున్న యువత

ఈ సారి జరగబోయే పంచాయతీ ఎన్నికల పై యువత ఆసక్తి చూపుతూ పెద్ద ఎత్తున పోటీలో ఉండడం శుభ పరిణామం అనే చెప్పాలి. యువత పోటీలో ఉండడమే కాకుండా పెద్ద పెద్ద నాయకులతో సైతం ఎన్నికలలో తలపడడానికి సిద్ధపడుతూ తమదైన శైలిలో దూసుకు పోతున్నారు. 8 వార్డు సభ్యుల స్థానాలు ఉన్న పెద్ద తాండా లో మండలం లోనే అత్యధికంగా 6 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవం చేసుకున్న తాండా యువత మండలానికే ఆదర్శంగా నిలిచారు. ఇక్కడ తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు బరిలో ఉండగా బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అయిన యువ నాయకుడు బాషా నాయక్ తన భార్య మంజుల నాయక్ ను వారికి పోటిలో నిలబెట్టి తనదైన శైలిలో దూసుకుపోతున్నాడు. తాండా ప్రజల సమస్యలను తీర్చడం తో పాటు 6 హామీలు ఇచ్చి, ఒక వేళ హామీలు తీర్చలేక పోతే గ్రామ పెద్దలు పదవి నుంచి తొలగించ వచ్చని తాండా పెద్దకు బాండ్ పేపర్ పై రాసి ఇచ్చాడు. శంఖాపూర్ తాండా లో సోదరులు అయిన మహేందర్ సింగ్, రాజా సింగ్ మధ్య పోరు ఉండడం, ఇద్దరు యువకులే ఉండడం తో గెలుపు ఎవరిని వరిస్తుందని చర్చలు జరుగుతున్నాయి. మహేందర్ సింగ్ తనను గెలిపిస్తే శంఖాపూర్ తాండా, దర్గా తాండా లో పంచాయతీ కార్యాలయం కోసం స్వంత నిధులతో భూమిని ఏర్పాటు చేయడం తో పాటు మొత్తం 17 హామీల తో బాండ్ పేపర్ రాసి ఇవ్వడం తో ఆ యువకుడి ఆలోచనా విధానం తో పాటు గెలుపు పై ఉన్న ధీమా వ్యక్తం అవుతుంది. భీం రావు పల్లి లో ఒక్కరు మినహా సర్పంచ్ స్థానానికి, వార్డు సభ్యులకు యువత పోటీలో నిలిచారు.

### అభ్యర్థుల భవితవ్యం ఓటర్ల చేతిలోనే

మొత్తం మీద రెండు సంవత్సరాలుగా వేచి చూసిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఈ నెల 14 జరుగుతుండడం, అదే రోజు ఫలితాలు కూడా వెలువలనుండడం తో ఎక్కడ చూసినా ప్రజల లో ఎన్నికలు, అభ్యర్థుల గెలుపోటముల పై చర్చ కొనసాగుతుంది. ఎవరడిగినా మీకు మా ఓటు అంటుండటం తో ఓటరు నాడి పట్టలేక నాయకులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం కోసం తర్జన భర్జన పడుతున్నారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా, ప్రచారాలు చేసినా చివరాఖరుగా అభ్యర్థుల గెలుపు ఓటములు, గ్రామాల భవిష్యత్తును నిర్ణయించే అధికారం మన దేశ రాజ్యాంగం ఓటరు దేవుళ్ళకు మాత్రమే కల్పించడం మన రాజ్యాంగ మహత్యం అని అనుకోవాలి.

# హత్యకేసులో నిందితుడి అరెస్ట్



**తూప్రాన్ డిసెంబర్ 10 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డి పేట్ బస్ స్టాప్ లో నిన్న మధ్యరాత్రి గుర్తు తెలియని వ్యక్తిని హత్య చేసిన నిందితుడిని బుధవారం సాయంత్రం విలేకర్ల సమావేశంలో గత కొంతకాలంగా తూప్రాన్ సమీప టోల్గేట్ వద్ద పాత ఇనుప సమన్ ఏరుకుంటూ అమ్ముకోగా వచ్చిన డబ్బులతో జీవనం కొనసాగిస్తున్న వ్యక్తి తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డి పేట్ బస్ స్టాప్ లో నివసిస్తూ ఉన్నానని గత 20 రోజులుగా అదే బస్టాప్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి తనతో పాటు పడుకొని తనకు ఇబ్బందిగా మారడంతో తను సేకరించిన ఇనుప సమన్లను తీసుకెళ్లి అమ్ముకుంటున్నాడని నిందితుడు ఎన్నిసార్లు హెచ్చరించిన మానకపోవడంతో తనను ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలన్నా పథకంతో నిన్న రాత్రి అతను గాఢ నిద్రలో ఉన్న సమయంలో తాళ్లతో చేతులు కాళ్లు కట్టేసి తలపై బలంగా కట్టెతో కొట్టి మెడకు తన వద్ద ఉన్న తాడును బిగించి హత్య చేసి ఎవరు గుర్తుపట్టకుండా ఉండేందుకు తల భాగాన్ని మంటలో వేసి కాల్చే క్రమంలో అటుగా వెళుతున్న పెట్రోలింగ్ పోలీస్ వారు అనిల్ ఉమేష్ లు చెలరేగుతున్న మంటలను గమనించి అక్కడికి వెళ్లి చూడగా ఎందుకు ఇంత పెద్ద మంట పెడుతున్నావని అడగడంతో సమాధానం చెప్పడానికి భయపడిన వ్యక్తిని అనుమానించి బస్టాప్ లో చూడగా తళ్ళతో కట్టేసి వ్యక్తిని హత్య చేసినట్టు గుర్తించి తూప్రాన్ సీఐ ఎస్ఐలకు సమాచారం ఇవ్వగా నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించడంతో నిందితుడు తన పేరు రాపని హనుమంతు తండ్రి మాదయ్య కులం వడ్డెర వృత్తి ఇనుప సమన్ సేకరణ నివాసం ధర్మారావుపేట్ గ్రామం సదాశివ నగర్ మండలం కామారెడ్డి జిల్లా అని తెలిపాడు తన కుటుంబ సమస్యల కారణంగా గత కొంతకాలంగా లింగారెడ్డి పేట్ బస్టాండ్ లో నివసిస్తున్నానని ఒప్పుకున్నాడు విచారణ అనంతరం రిమాండ్ కు తరలిస్తామని తెలిపారు సమావేశంలో తూప్రాన్ సిఐ రంగాకృష్ణ ఎస్ఐ శివానందం పోలీస్ కానిస్టేబుల్ నాగరాజు అధికారులు పాల్గొన్నారు హత్యకు గురైన వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉంది ఎవరైనా చనిపోయిన వ్యక్తిని గుర్తించినట్లయితే తూప్రాన్ పోలీస్ వారిని సంప్రదించాలని హత్యకు గురైన వ్యక్తి డెడ్ బాడీని తూప్రాన్ ప్రభుత్వ మార్చరిలో భద్రపరచామని తెలిపారు



- అల్లాదుర్గం సీఐ రేణుక
- ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు
- స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోండి
- శాంతి భద్రతల పరిరక్షణలో ఎవరిని ఉపేకించిది లేదు
- ఎన్నికలకు ఆటంకం కల్పిస్తే కఠిన చర్యలు
- పోలీసు బందోబస్తు పై టేక్మాల్ రైతు వేదిక లో సమావేశం

## విధులలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**టేక్మాల్ డిసెంబర్ 10: సిరి న్యూస్) :** టేక్మాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్నికల పోలింగ్ బందోబస్తు రూట్ మొబైల్ బందోబస్తు పోలింగ్ స్టేషన్ భద్రత స్ట్రకింగ్ పోలీస్ స్పోర్ట్స్ వంటి విభాగాల సిబ్బందికి ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి నిమిషం అప్రమత్తంగా ఉండండి.. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి.. స్థానిక సర్పంచ్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించండి.. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసుకునేలా చర్యలు తీసుకోండి.. అంటూ అల్లాదుర్గం సీఐ రేణుక అధికారులకు దిశానిర్దేశం చేశారు. గురువారం మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో జరగనున్న స్థానిక సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి పోలీసు అధికారులతో రైతు వేదిక లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అల్లాదుర్గం సీఐ రేణుక మాట్లాడుతూ ఉదయం ఎన్నికల ప్రారంభం నుంచి సాయంత్రం ఫలితాలు వెల్లడి దాకా పోలీసులు ప్రతి చోట అప్రమత్తంగా వ్యవహరించాలని వెల్లడించారు. ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తిస్థాయి భద్రత ప్రణాళికను రూపొందించి ప్రతిష్ట బంధ వాస్తు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి ఒత్తిళ్లు బెదిరింపులు లేకుండా స్వేచ్ఛయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు అధికారులు చూడాలన్నారు. అమాయక ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు డబ్బు మద్యం పంపిణీల గుంపులుగా తిరుగుతూ ఉద్రిక్తతలు ఘర్షణలు రేపే వ్యక్తులను గమనించి వెంటనే సంబంధితులపై కేసు నమోదు చేయాలన్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు పరిస్థితులు పర్యవేక్షించాలి అన్నారు. ఉద్రిక్తతలకు, ఆందోళనలకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణ జరగాలని సూచించారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు గాని, వారి అనుచరులు గాని ప్రలోభాలకు పాల్పడినట్లయితే చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎన్నికల బందోబస్తు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ దేయంగా ప్రభుత్వం ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నియమాలుని ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలని లేనియెడల కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు తమ ఓటు వేయాలన్నారు. గ్రామాలలో ఏ చిన్న ఉద్రిక్తత అనిపించిన వెంటనే పోలీసులకు లేదా 100 నెంబర్ కు మాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్, ఎస్సైలు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వాహనాల తనిఖీల్లో నగదు స్వాధీనం



**అల్లాదుర్గం..సిరి.న్యూస్ :** పంచాయతీ ఎన్నికల సందర్భంగా మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గ్రామంలో తనిఖీలలో మంగళవారం రాత్రి ఎఫ్ ఎస్ టి అధికారులు మహేష్ కుమార్, ఏఎస్ఐ గాలయ్య, ఐదు లక్షల 97 వేల నగదును పట్టుకున్నారు. అల్లాదుర్గం మండల పరిధిలోని గడి పెద్దాపూర్ బ్యాంక్ ఏరియాలో బీహార్ చెందిన వితిన్ రోహన్ రాజ్ నగదుతో వెళుతుండగా , ఎఫ్ ఎస్ టి అధికారులు తనిఖీ చేయగా 5 లక్షల రూపాయలు 97 వేలు నగదు స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై శంకర్ కు అందజేశారు.. ఈ నగదు రైస్ మిల్ యజమాని బచ్చు రమేష్ కి చెందినదిగా పోలీసులు తెలిపారు. ఎస్సై ఈ నగదును ఆర్డిఓ కు డిపాజిట్ చేశారు.

### ఎదులాపూర్ 8వార్డులలో

## ఆరు వార్డులు ఏకగ్రీవం. !

- అభినందించిన తాజా మాజీ ఎంపీపీ కల్లూరిహరికృష్ణ



**శివంపేట్ డిసెంబర్ 10 ( సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని ఎదులాపూర్ గ్రామంలో 8 వార్డులకు ఆరు వార్డులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఒకటవ వార్డ్ మెంబర్ గోస్కే సాయిలు, రెండో వార్డ్ మెంబర్ పులగం నవ్య, మూడవ వార్డు మెంబర్ మేకల యాదిరెడ్డి, నాల్గవ వార్డు మెంబర్ చింతకాయల కృష్ణ, ఆరవ వార్డు మెంబర్ పైనము నర్సింహులు, ఎనిమిది వార్డు మెంబర్ కల్లూరి సహదేవ్, 6 మంది వార్డు సభ్యులకు ఎలక్షన్ అధికారి పత్రాలు అందజేశారు. మిగతా రెండు వార్డులకు మరియు సర్పంచ్ అభ్యర్థులకు ఎలక్షన్లు ఉంటాయని అన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు సభ్యులను మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎదులాపూర్ సర్పంచ్ అభ్యర్థి కల్లూరి హనుమంతరావు మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

- ఎఫ్ఎస్టీ బృందం ప్రత్యేక తనిఖీలు

**చిలిపిచేడ్ డిసెంబర్ 10(సిరి న్యూస్) :** చిలిపిచేడ్ మండల వ్యాప్తంగా ఎఫ్ఎస్టి బృందం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం పలు కిరాణాల్లో, షాపులు, హోటల్ పలు గ్రామాలలో తనిఖీలు చేశారు. పలు వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా డబ్బు, మద్యం అక్రమంగా రవాణా చేయకుండా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రవాణా తనిఖీల్లో డిప్యూటీ ఎమ్మార్వో సింధుజ, పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ రాములు, ఆర్ ఐ సునీల్ చౌహాన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.





# అభివృద్ధి సంక్షేమానికే
# పట్టం కట్టండి

**మెదక్ ప్రతినిధి:డిసెంబర్ 10(సిరి న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని అయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుధవారం మెదక్ మండలం మాచవరం, ర్యాల మడుగుగు,పేరూరు, రాజ్ పల్లి, మక్త భూపతి పూర్,పాతూర్ తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలో ఉన్న పార్టీకి ఓటేసి గెలిపిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు.బిఆర్ఎస్, బీజేపీ లు బలపరిచిన అభ్యర్థులకు ఓటేసి ఓటు వృధా చేసుకోవద్దు అని అన్నారు.డబ్బు, మద్యానికి ఆశపడి పల్లెలు ఆగం చేసుకోవద్దని కోరారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేయాలని గ్రామ అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలని తెలిపారు. స గ్రామం అభివృద్ధి చెందాలన్నా,గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇంకా మూడేండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, ఎమ్మెల్యే గా నేను ఉంటానని గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే, ప్రభుత్వం దగ్గరకు, ఎమ్మెల్యే దగ్గరకు రాలేడని, గ్రామంలో ఏ రకమైన అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉండదన్నారు.కావున గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిని పార్టీల అభ్యర్థులు ఇచ్చే మద్యం,డబ్బులకు ఆశ పడి, వాళ్ళు చెప్పే మాయ మాటలు నమ్మి వారికీ ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుందని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు. ఇతర గార తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామ అభివృద్ధికి సంబంధించిన ఎన్నికలని మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.తెలంగాణ ను సీఎం రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు రూ 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు రూ 500 బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు రావాలన్నా, సిసి రోడ్లు నిర్మాణం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ చౌదరి, నాగరాజు, ఆంజనేయులు, తిరుపతి రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు అభ్యర్థులు, మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

- అధికారంలో ఉన్న పార్టీకి ఓటేస్తేనే గ్రామాల అభివృద్ధి
- బీఆర్ఎస్, బీజేపీలకు ఓటేసి పల్లెలు ఆగం చేయొద్దు
- పైసల కట్టలు, మద్యం బాటిళ్లతో వస్తారు
- పల్లెలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులని గెలిపించాలి
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు







# స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ విజేత గీతం




- విజేతల బృందానికి 1.5 లక్షల నగదు పురస్కారం

**పటాన్ చెరు, డిసెంబర్ 10, (సిరి న్యూస్) :** జాతీయ స్థాయి పోటీలలో గీతం విద్యార్థులు మరోసారి రాణించారు. అహ్మదాబాద్ (గుజరాత్) నోడల్ సెంటర్ లో ఇటీవల జరిగిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (ఎస్ఐహెచ్) 2025ను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు జట్టు గెలుచుకుంది. ఆ జట్టు వినూత్న సాంకేతిక పరిష్కారాన్ని మెచ్చిన జ్యూరీ రూపాయలు 1.5 లక్షల నగదు పురస్కారాన్ని అందజేసి సత్కరించింది. బీటెక్ సీఎస్ఈ, ఏఐఎంఎల్ రెండో యేడాది విద్యార్థులు కె.కృష్ణప్రియ, అబ్దుల్ బాసిత్ హసన్ షేక్, కె.అమోఘ్, కర్మిన్ ఘాట్ యశ్వంత్, యుక్త చావలి, శరణ్య మదీనాలతో కూడిన విజేత బృందం, ప్రభుత్వ ఈకన్సల్టేషన్ మాడ్యూల్ ద్వారా సమర్పించే ప్రజా వ్యాఖ్యల యొక్క సెంటిమెంట్ విశ్లేషణ కోసం కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత వేదికను అభివృద్ధి చేసింది. విధాన రూపకర్తలు సెంటిమెంట్, విధాన వైఖరిని వర్గీకరించడం, సారాంశాలను రూపొందించడం, సాక్ష్యం ఆధారిత నిర్ణయం తీసుకోవడాన్ని ప్రారంభించడం ద్వారా ముసాయిదా చట్టాలు, నిబంధనలపై పౌరుల అభిప్రాయాన్ని పెద్ద మొత్తంలో సమర్థవంతంగా విశ్లేషించడానికి ఈ ఏఐ వేదిక సహాయ పడుతుంది. ఈ బృందానికి మార్గదర్శి (మెంటార్)గా వ్యవహరించిన డాక్టర్ చంద్రశేఖర్ ఉద్దగిరి, విద్యార్థుల విజయం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. 'ఈ అద్భుతమైన బృందానికి మార్గదర్శకత్వం వహించడం చాలా గర్వకారణం. వారి పరిష్కారం, దాని ఆవిష్కరణ, సాధించగల ప్రభావం జ్యూరీని ఆకట్టుకుంది. వారి కృషి, అంకితభావానికి విద్యార్థులందరికీ అభినందనలు' అని ఆయన వ్యాఖ్యానించారు. గీతం హైదరాబాదులోని వెంచర్ డెవలప్ మెంట్ సెంటర్ (వీడీసీ) సహకారానికి డాక్టర్ చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల ఈ చొరవకు వీడీసీ మద్దతు ఇవ్వడమే గాక, జాతీయ స్థాయి కార్యక్రమంలో విద్యార్థుల బృందం పాల్గొనడానికి సాయపడింది. విశ్వవిద్యాలయ నాయకత్వం నుంచి నిరంతర ప్రోత్సాహాన్ని ఈ సందర్భంగా వీడీసీ గుర్తు చేసుకుంది. తమకు వెన్నుదన్నుగా ఉంటున్న సీఎస్ఈ, ఏఐఎంఎల్ విభాగాధిపతులు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, వీడీసీ డిప్యూటీ డైరెక్టర్, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్/డీన్ లతో పాటు గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి తదితరులకు వీడీసీ కృతజ్ఞతలు తెలియజేసింది. ఆవిష్కరణ, అనుభవపూర్వక అభ్యాసంపై వారి నిరంతర సహకారం, ఈ ప్రతిష్ఠాత్మక జాతీయ విజయంలో కీలక పాత్ర పోషించినట్టు వీడీసీ తెలియజేసింది.



# కిర్బీ కార్మికులను పరామర్శించిన ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు, డిసెంబర్ 10 (సిరి న్యూస్) :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన కిర్బీ పరిశ్రమ కార్మికులను పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. బుధవారం ఉదయం మొదటి షిఫ్ట్ కి బయలుదేరి వెళ్తున్న కిర్బీ పరిశ్రమ కార్మికుల బస్సుకు పాశమైలారం సమీపంలోని బిపిఎల్ చౌరస్తా సమీపంలో ప్రమాదానికి గురైంది. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్ కార్మికులు చికిత్స పొందుతున్న పటాన్ చెరు లోని అమేధ ఆసుపత్రికి వెళ్లి కార్మికులను పరామర్శించారు. వైద్యులతో చర్చించి కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గాయపడిన కార్మికులందరూ క్షేమంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో జిఎంఆర్ తో పాటు ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు అంతి రెడ్డి, శివ రెడ్డి, బండి శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# పటాన్ చెరులో 36 పోలింగ్ కేంద్రాలు

- 158 మంది సిబ్బంది
- ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

**పటాన్ చెరు, డిసెంబర్ 10, (సిరి న్యూస్) :** పటాన్ చెరు మండలం లోని మూడు గ్రామ పంచాయితీ లకు జరిగే సర్పంచ్ ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పటాన్ చెరు ఎంపీడీఓ కార్యాలయం నుంచి నాలుగు బస్సుల్లో మూడు గ్రామాలకు ఎన్నికల సామాగ్రిని అధికారులు తరలించారు. పటాన్ చెరు మండలంలోని మొత్తం మూడు గ్రామ పంచాయతీలు నందిగామ, క్యాసారం, బానూర్ గ్రామాలకు రేపు మొదటి విడత సర్పంచ్ ఎన్నికలు జరుగ నున్నాయి.మొత్తం 36 పోలింగ్ కేంద్రాలకు గాను158 మంది సిబ్బందిని నియామకం చేసిన అధికారులు. బానూర్ లో 14 పోలింగ్ కేంద్రాల కు గాను 57 మంది సిబ్బంది నీ నియమించారు. ఇక్కడ మొత్తం 7084 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించకో నున్నారు. అలాగే క్యాసారం గ్రామ పంచాయతీ లో 10 పోలింగ్ కేంద్రాలు, ఏర్పాటు చేశారు. ఇక్కడ 31 మంది సిబ్బంది నీ నియమించారు. మొత్తం 2350 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. నందిగామ లో 12 పోలింగ్ కేంద్రాలు, ఉండగా 37 మంది సిబ్బంది నీ నియమించారు. ఇక్కడ కూడా 3564 ఓటర్లు తమ తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. రేపు ఉదయం 6 గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించి, ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు క్యూలైన్ల లో నిలబడే ఓటర్లకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉంటుంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం చేయనున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండ పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అమీన్ పూర్ స్వరూపం చిన్నాభిన్నం చేసిన జీహెచ్ఎంసీ విభజన

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్



**అమీన్ పూర్, డిసెంబర్ 11, (సిరి న్యూస్) :** జిహెచ్ఎంసి విభజన చట్టం అమీన్ పూర్ స్వరూపమును చిన్నాభిన్నం చేసి ముక్కలుగా చేసిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్రీయ పద్ధతిలో విభజన జరుగకుండా ఇష్టరాజ్యాంగ అమీన్ పూర్ పరిధిని ముక్కలుగ చేశారాణి అధికారులు ఇష్టరాజ్యాంగ విచ్ఛిన్నం చేశారాణి మండిపడ్డారు. అమీనాపూర్ లోని పీజేఆర్ ఎంక్లేవ్, హెచ్ఎంటి కాలనీ తదితర కాలనీలు దీప్తి శ్రీనగర్ గ్రేటర్లో కలపడం దారుణమని కిష్టారెడ్డిపెట్, సుల్తానుపూర్, అమీన్ పూర్ ముక్కలుగా చేసి కలపడం అమీన్ పూర్ గ్రామాన్ని కావాలని ముక్కలు చేసినట్లుగా ఉందని తెలిపారు, జిహెచ్ఎంసి అధికారుల తప్పిదం పై త్వరలో పార్టీలో చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని తప్పిదన్ని ప్రజల ముందు ఉంచి జిహెచ్ఎంసి అధికారుల మెడలు వంచుతామణి హెచ్చరించారు

# ఇస్నాపూర్ ముత్తూట్ ఫైనాన్స్ కు తాళం వేసిన బాధితులు

**పటాన్ చెరు, డిసెంబర్ 10 (సిరి న్యూస్):** మండల పరిధిలోని ఇస్నాపూర్ గ్రామంలో ముత్తూట్ ఫైనాన్స్ ఆఫీసు కు బాధితులు బుధవారం తాళం వేశారు. ముత్తంగి గ్రామానికి చెందిన సాయి జీవన్ కుమార్ ఇటీవల ముత్తూట్ ఫైనాన్స్ లోక్ బంగారం తాకట్టు పెట్టి రూ.9.51 లక్షలు తీసుకున్నాడు. ఈ నేపథ్యంలో ఈనెల 8వ తేదీన బాకీ మొత్తం చెల్లించాడు. కానీ బంగారం తిరిగి ఇవ్వక పోవడంతో పలుమార్లు మేనేజర్ కు సిబ్బందికి, చెప్పినా స్పందించలేదు. దీంతో అనుమానం వచ్చిన బాధితుడు ఆఫీస్ కు తాళం వేశాడు. సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.